Yesterday Asked Questions:

5. దక్షిణ కొరియాలో 2018 ISSFప్రపంచ ఛాంపియన్షిప్లో 50 మీ పిస్టల్ ఈవెంట్లో ఏ భారతీయ షూటర్ బంగారు పతకం సాధించాడు?

[డి] ఓం ప్రకాశ్ మిథర్వాల్

6. అంతర్జాతీయ సునామి మాక్ డ్రిల్ "IOWave18" ఈ క్రింది ఏ మహాసముద్రాలలో ప్రారంభమైంది?

[ఎ] హిందూ మహాసముద్రం

Today's Current Affairs:

స్వలింగ సంపర్కం నేరం కాదు: సుప్రీం:

పరస్పర అంగీకారంతో జరిగే స్వలింగ సంపర్కం నేరం కాదంటూ సుప్రీంకోర్టు గురువారం 6th Sep సంచలన తీర్పు వెల్లడించింది. 'అసహజ నేరాల'కు సంబంధించిన సెక్షన్ 377 ప్రకారం.. స్వలింగ సంపర్కం, జంతువులతో లైంగిక చర్యలు, అసహజ శృంగార చర్యలకు పాల్పడినవారికి పదేళ్ల వరకూ జైలుశిక్ష జీవితఖైదు విధించొచ్చు.




25 దేశాల సరసన భారత్: లైంగిక చర్యను న్యాయబద్ధం చేసిన 25 దేశాల సరసన భారత్ చేరినట్లయ్యింది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, అర్జెంటీనా, గ్రీన్ల్యాండ్, ఐస్ల్యాండ్, స్పెయిన్, బెల్జియం, ఐర్లాండ్, బ్రెజిల్, లక్సెమ్బర్గ్, స్వీడన్ తదితర దేశాల్లో స్వలింగ సంపర్కం నేరం కాదు. ఆస్ట్రేలియా గత ఏడాదే ఈ చర్యను న్యాయబద్ధం చేయగా.. మూడేళ్ల క్రితం అమెరికాలోనూ నిషేధం ఎత్తివేశారు. అయితే 72 దేశాలు ఇప్పటికీ దీనిని తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నాయి. వీటిలో 8 దేశాలైతే మరణశిక్ష విధిస్తున్నాయి

అమెరికాతో భారత్ చారిత్రక భేటీ :



అగ్రరాజ్యం అమెరికాతో భారత్ చారిత్రక భేటీకి రంగం సిద్ధమైంది.

గురువారం 6th Sep Sep 6th ఢిల్లీలో

అమెరికా విదేశాంగ మంత్రి మైకేల్ ఆర్ పాంపే, రక్షణశాఖ మంత్రి జేమ్స్ మాటిస్తో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్, రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

vyoma.net

. COMCASAకామ్‌కాసా(కమ్యూనికేషన్స్, కంపాటిబిలిటీ, సెక్యూరిటీ అగ్రిమెంట్) ఒప్పందం

- వచ్చే ఏడాది రెండు దేశాల త్రివిధ దళాలతో ఉమ్మడి సైనిక విన్యాసాలు
- రష్యా నుంచి క్షిపణుల కొనుగోలు అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు భారత్–రష్యాల చారిత్రక సంబంధాలను అర్థం చేసుకుంటామని అమెరికా పేర్కొన్నట్లు వెల్లడించాయి.
- ఇంధన అవసరాల కోసం ఇరాన్‌పై ఆధారపడుతున్న సంగతిని భారత్ అమెరికా దృష్టికి తీసుకెళ్లగా, ఈ విషయంలో సాయం చేస్తామని అమెరికా భారత్‌కు హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

COMCASA ఒప్పందం అంటే?

- ఈ ఒప్పందంతో అమెరికా భారత్‌కు విక్రయించే అత్యాధునిక ఆయుధాలకు కమ్యూనికేషన్ పరికరాలను అమర్చడం, ఉపగ్రహాల సమాచారాన్ని ఒకరికొకరు పంచుకోవడానికి వీలు కలుగుతుంది.
- సైనిక అవసరాల కోసం అమెరికా నుంచి అత్యంత ఆధునిక సాంకేతికపరమైన యుద్ధ పరికరాలు కొనుగోలు చేయడం కోసం కుదుర్చుకోవాల్సిన మూడు ప్రధానమైన ఒప్పందాల్లో కామ్ కాసా ఒకటి. కామ్‌కాసా ఒప్పందానికి ముందు భారత్ 2016లో Logistics Exchange MoU పై సంతకం చేసింది. రక్షణ రంగానికి సంబంధించిన మూడో ఒప్పందం బేసిక్ ఎక్స్‌చేంజ్ అండ్ కోపరేషన్ అగ్రిమెంట్ ఫర్ జియోస్పాషియల్ కోపరేషన్‌పై ఇంకా చర్చలు జరగాల్సి ఉంది.
- అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేసే యుద్ధ విమానాలు, ఇతర హెలికాప్టర్లలో అమెరికాకు చెందిన అత్యంత భద్రమైన ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ వ్యవస్థ అమర్చడానికి వీలవుతుంది. C–17, C–130J, P–81 విమానాలతో పాటు, అపాచె, చినూక్ హెలికాప్టర్లలో ఈ కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఇరు దేశాల సైనికుల మధ్య కమ్యూనికేషన్లు మరింత విస్తృతం అవుతాయి.
- ఈ ఒప్పందంతో అమెరికా నుంచి సీ గార్డియన్ డ్రోన్లను కొనుగోలు చేసుకోవచ్చు. ఈ డ్రోన్లు శత్రుదేశాల యుద్ధ విమానాల ఉనికిని పసిగట్టగలవు. వాటిని టార్గెట్ కూడా చేయగలవు.
- కమ్యూనికేషన్ల కోసం ఇప్పటివరకు భారత్ వినియోగిస్తున్న వ్యవస్థ కంటే అమెరికా అమర్చే పరికరాలు సాంకేతికపరంగా అత్యున్నతమైనవి. అత్యంత సురక్షితమైనవి కూడా. దీనిని గతంలో కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ ఆన్ సెక్యూరిటీ మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్

అని పిలిచారు. అయితే ఇది భారత్‌కు చెందినదని స్పష్టంగా గుర్తించడానికి వీలుగా కామ్ కాసా అని మార్చారు.

తెలంగాణ తొలి శాసనసభ రద్దు:

జూన్ 2, 2014న కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 4సంవత్సరాల 3నెలల 4రోజులు అయింది.

ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ మంత్రిమండలి ఆమోదించిన తీర్మానాన్ని కేసీఆర్ గవర్నర్‌ను కలిసి సమర్పించారు. ఈ తీర్మానానికి ఆమోదముద్ర వేసిన గవర్నర్.. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగించాలని కేసీఆర్‌ను కోరారు. గవర్నర్ సూచనను సమ్మతించిన కేసీఆర్.

- తెలుగు రాష్ట్రాల్లో శాసనసభలు షెడ్యూల్ ప్రకారం పూర్తికాలం పనిచేయకుండా మూడుసార్లు రద్దయ్యాయి.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులు (ఎన్టీ రామారావు, చంద్రబాబునాయుడు) వివిధ కారణాలతో 7వ, 11వ శాసనసభలను రద్దుచేయాల్సిందిగా కోరడంతో నాటి గవర్నర్లు వాటిని ముందుగానే రద్దుచేశారు.
- ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి

ఆపద్ధర్మ ప్రభుత్వ విధులు:

బడ్జెట్ తయారీ, ఆర్డినెన్స్‌ల జారీ, పన్ను ల పెంపు, తగ్గింపు, భారీ ప్రాజెక్టుల ప్రకటన, నామినేటెడ్ పదవుల భర్తీ, కీలక పోస్టుల్లోని ఉన్నతాధికారుల బదిలీలు వంటి విషయాల్లో నిర్ణయాలు తీసు కోవడానికి వీల్లేదు. వీటికి సంబంధించిన నిర్ణయాల ను ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వ మే తీసుకోవాల్సి ఉంటుంది.

1975లో దేశంలో తొలిసారి..మన దేశం విషయానికొస్తే డాక్టర్ జయప్రకాశ్ నారాయణ 1974లో ఎన్నికల సంస్కరణలపై జస్టిస్ వీఎం తర్కుండే నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1975లో ఇచ్చిన తన నివేదికలో తొలిసారి ఆపద్ధర్మ ప్రభుత్వం గుర్తించి ప్రస్తావించింది. ఎన్నిక ల సమయంలో ఉండే ప్రభుత్వం కేవలం ఆపద్ధర్మ ప్రభుత్వంగానే బాధ్యతలు నిర్వర్తించేలా చూడాల్సిన అవసరం ఉందని ఆ కమిటీ సిఫారసు చేసింది. తర్వాత 1989లో అప్పటి న్యాయశాఖ మంత్రి దినేశ్ గోస్వామి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. ఆపద్ధర్మ ప్రభుత్వం

విషయంలో 1975లో జస్టిస్ తుర్కుండే కమిటీ చేసిన సిఫారసును వ్యతిరేకించింది.

## నీలం సంజీవరెడ్డి తొలి అధికారిక ప్రకటన

1979లో లోక్‌సభ రద్దయినప్పుడు అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఆపద్ధర్మ ప్రభుత్వం విషయంలో తొలిసారి అధికారిక ప్రకటన చేశారు. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి వీల్లేదని ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే అప్పటి ప్రధాని చరణ్‌సింగ్ దీన్ని వ్యతిరేకించారు. ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చని, ఈ విషయంలో రాజ్యాంగంలో ఎలాంటి నిబంధన లేదని స్పష్టం చేశారు. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆర్థిక సాయం వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

1991లో నాటి ప్రధాని చంద్రశేఖర్ కూడా ఇలాంటి నిర్ణయాలే తీసుకున్నారు. న్యాయవ్యవస్థలో పలు బదిలీలను చేపట్టారు. కొందరు అధికారులను కూడా బదిలీ చేశారు. వీటిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పినా పట్టించుకోలేదు. అయితే పార్లమెంట్ రద్దు చివరి రోజు ఎంపీలకు పెన్షన్ జారీ విషయంలో తీసుకొచ్చిన బిల్లు వివాదాస్పదమైంది. నాటి రాష్ట్రపతి వెంకటరామన్ ఆ బిల్లులకు ఆమోదం తెలపలేదు. 1997లో ఐకే గుజ్రాల్ నేతృత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం కూడా వివాదాస్పద నిర్ణయాలే తీసుకుంది.ఏకంగా గవర్నర్ల నియామకాలు చేపట్టింది. పంజాబ్ రాష్ట్రంలో రూ.కోట్ల రుణాలను మాఫీ చేసింది. తర్వాత వాజ్‌పేయి నేతృత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలే తీసుకుంది. రాష్ట్రపతి అభిప్రాయాలతో విభేదించేందుకు సైతం వాజ్‌పేయి ప్రభుత్వం వెనుకాడలేదు. ఆశ్రిత పక్షపాతానికి, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు విధానపరమైన నిర్ణయాలను ఉపయోగించరాదన్న ఉద్దేశంతోనే ఆపద్ధర్మ ప్రభుత్వానికి కీలక నిర్ణయాల విషయంలో ఆంక్షలు విధించారు.

## అమెరికా నుంచి భారత్‌కు చేరిన అపురూప కళాప్రతిమలు

న్యూయార్క్: తరతరాల చారిత్రక ఘనతకు ప్రతీకగా నిలిచే రెండు అమూల్య పురాతన ప్రతిమలు తిరిగి ఎట్టకేలకు అమెరికా నుంచి ఇండియాకు చేరాయి.అపహరణకు గురై విదేశీ పురావస్తుశాలల్లో  చిరకాలంగా పడిఉన్న వాటిని మళ్లీ మాతృదేశానికి తెప్పించే కృషిలో భారత ఉన్నతాధికారులు కృతకృత్యులయ్యారు.మన ప్రాచీన శిల్పకళాసంపదకు, నిర్మాణ చాతురికి తలమానికంగా భావిస్తున్న ఆ  ప్రాచీన విగ్రహాల్లో ఒకటి- చోళుల కాలంనాటి శివలింగోద్భవ మూర్తి, మరొకటి బోధిసత్వ రూపంలోని 'మంజశ్రీ'. తమిళనాడులో మాయమై అమెరికాలోని అలబామా ప్రాంత బర్మింగ్‌హామ్ పురావస్తుశాలలో ప్రత్యక్షమైన శివకళాఖండం చిట్టచివరకు స్వస్థలానికి

తరలిరావడం పురావస్తు ప్రేమికులను ఎంతగానో ఆనందపరుస్తోంది. మరో విగ్రహరూపమైన బోధిసత్వం బిహార్‌కు చెందిన బుద్ధగయ ఆలయం నుంచి గతంలోనే మటుమాయమైంది.

**చెక్ దేశంలో రాష్ట్రపతి పర్యటన:**

ప్రేగ్: స్నేహసంబంధాల విస్తరణ కృషిలో భాగంగా, యూరప్ సందర్శన ముగింపు వేళ రామ్‌నాథ్ కోవింద్ గురువారం 6th Sep చెక్ రిపబ్లిక్ దేశంలో పర్యటించారు. బల్గేరియా నుంచి చేరుకున్న ఆయన చెక్ దేశాధ్యక్షుడు మిలోస్ జెమన్, ప్రధాని ఆంద్రెజ్ బాబిస్‌తో విస్తృత చర్చలు సాగించారు.

**బల్గేరియాలో బాపూజీ విగ్రహావిష్కరణ**

సోఫియా: ఐరోపా దేశాల పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, గురువారం 6th Sep బల్గేరియా దేశాధ్యక్షుడు రూమెన్ రాదేవ్‌తో కలిసి రాజధాని నగరం సోఫియాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బల్గేరియా విఖ్యాత పెయింటర్ బొరిస్ జార్జీవ్ గతంలో భారత జాతిపితను ఆశ్రమంలో కలుసుకొని స్నేహ సంభాషణలు సాగించడాన్ని ఆయన గుర్తుకుతెచ్చారు.

**అత్యంత విలువైన బ్రాండ్‌గా మళ్లీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు:** భారత్‌లో అత్యంత విలువైన 75 బ్రాండ్లతో డబ్ల్యూపీపీ అండ్ కంటార్ మిల్‌వర్డ్ బ్రౌన్ ఈ జాబితా రూపొందించింది. బ్రాండ్జ్ ఇండి యా టాప్ 50లో తొలి స్థానాన్ని వరుసగా ఐదో ఏడాది దక్కించుకుంది. నివేదిక ప్రకారం.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు బ్రాండ్ విలువ 21% వృద్ధి చెంది 2018లో 21.7 బిలియన్ డాలర్లకు చేరింది. ఎల్‌ఐసీ 19.8 బిలియన్ డాలర్ల విలువతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. టీసీఎస్ (15 బి. డాలర్లు) మూడో స్థానంలో, ఫ్లిప్ కార్ట్ (4.1 బి.డాలర్లు) 11, పేటీఎం (4.1 బి.డాలర్లు) 12, జీటీవీ (3.8 బి.డాలర్లు) 15వ స్థానంలో టాప్ బ్రాండ్లుగా గుర్తింపు తెచ్చుకున్నాయి.

**కాక్స్ అండ్ కింగ్స్‌కు అనుష్కశర్మ ప్రచారం:** ప్రయాణ సేవల సంస్థ కాక్స్ అండ్ కింగ్స్ ప్రచారకర్తగా బాలీవుడ్ నటి అనుష్క శర్మ నియమితులయ్యారు. కొత్త ప్రయాణ ప్రణాళికలతో అనుష్క శర్మ నటించిన టెలివిజన్ ప్రకటనను త్వరలో విడుదల చేయనున్నట్లు కంపెనీ తెలిపింది.

**మల్వీందర్, గోధ్వానీకి ఎన్‌సీఎల్‌టీ నోటీసులు:**

ఆర్‌హెచ్‌సీ హోల్డింగ్స్ ఎండీ మల్వీందర్ సింగ్, రెలిగేర్ మాజీ చీఫ్ సునీల్ గోధ్వానీ తదితరులకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) గురువారం 6th Sep నోటీసులు జారీ చేసింది.

కంపెనీ షేర్‌హోల్డింగ్, బోర్డు వ్యవహారాల్లో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఆర్‌హెచ్‌సీ హోల్డింగ్స్ లావాదేవీల్లో మల్వీందర్ సింగ్ అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆయన సోదరుడు శివీందర్ సింగ్ వేసిన పిటిషన్‌పై విచారణలో భాగంగా ఎన్‌సీఎల్‌టీ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

### వరల్డ్ రికార్డుతో స్వర్ణం సొంతం:



ఆసియా క్రీడల్లో పసిడి పతకం నెగ్గి సంచలనం సృష్టించిన 16 ఏళ్ల భారత యువ షూటర్ సౌరభ్ చౌదరి అదే జోరును ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో కొనసాగించాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జూనియర్ ఈవెంట్‌లో అతను బంగారు పతకం సాధించాడు. ఈ పోటీలో సౌరభ్ 245.5 స్కోరుతో తన పేరిటే ఉన్న ప్రపంచ రికార్డు (243.7 పాయింట్లు)ను తానే అధిగమించి కొత్త రికార్డు సృష్టించాడు. జర్మనీలో జూన్‌లో జరిగిన జూనియర్ ప్రపంచకప్‌లో ఈ రికార్డు నెలకొల్పాడు.హోజిన్ లిమ్ (243.1 పాయింట్లు; కొరియా) రజతం నెగ్గగా, అర్జున్ సింగ్ చీమా (218 పాయింట్లు; భారత్) కాంస్యం గెలిచాడు.

ఎనిమిది నెలల్లో మహాసముద్రాలను చుట్టివచ్చిన ధీర నావికాదళ మహిళ స్వాతిని ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కరించారు. ఉండవల్లిలోని ప్రజాదర్బార్ హాలులో విశాఖపట్నానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతి సీఎం చంద్రబాబును గురువారం 6th Sep కలిశారు. నావికా సాగర్ పరిక్రమ పేరిట ఆరుగురు నావికాదళ మహిళాధికారులు గత ఏడాది సెప్టెంబర్ 10న ప్రపంచ సాహసయాత్ర ప్రారంభించి మే 21న తిరిగి గోవాకు చేరుకున్నారు. ఆమె అనుభవాలను చంద్రబాబుకు వివరించారు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ(ఏపీబీసీఎఫ్‌సీ) ఛైర్మన్‌గా కృష్ణా జిల్లా పెడనకు చెందిన బొడ్డు వేణుగోపాలరావు గురువారం 6th Sep బాధ్యతలు స్వీకరించారు

Today’s Questions:

7)జాతీయ స్థాయి పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో అగ్రి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు-2018 అందుకున్న ప్రముఖ డెయిరీ సంస్థ?

A)జెర్సీ డెయిరీ సంస్థ B) అమూల్ డెయిరీ

C)కరీంనగర్ డెయిరీ సంస్థ D)ప్రియ డెయిరీ సంస్థ

8)జన్ ధన్ ఖాతా ఓవర్ డ్రాఫ్ట్ పరిమితిని కేంద్రం ఎంత మొత్తానికి పెంచింది?

A)రూ. 5000 నుండి రూ .8000 వరకు

B)రూ. 5000 నుండి రూ .10,000 వరకు

C)రూ. 5000 నుండి రూ .12,000 వరకు

D)రూ. 5000 నుండి రూ .6,000 వరకు